‘శతహస్త సమాహర సహస్రహస్త సం కిర
కృతస్య కార్యస్య చేహ స్ఫాతిం సమావహ’

‘వంద చేతులతో సేకరించండి, వేయి చేతులతో కలిపి కూర్చండి
పూర్తి చేసిన పనులతో, చేయవలసిన పనులతో జీవితం ఉప్పొంగనివ్వండి’

– అధర్వవేదం (3.24.5)

# లీడర్‌షిప్

డా॥ బి.వి.పట్టాభిరామ్ Ph.D

ఎమెస్కో

## ఇందులో...


| | | |
|---|---|---|
| మీ విజయయాత్రను కొనసాగించండి! | .... | 3 |
| నిరంతర విజయానికి ప్రణాళికను రచించటం | .... | 9 |
| ఒకే లక్ష్యంవైపు జట్టును నడిపించటం | .... | 19 |
| భవితను దర్శించటం, శక్తియుక్తుల్ని సమకూర్చుకోవటం | .... | 41 |
| సరైన వైఖరిని అలవర్చుకోవటం | .... | 61 |
| సరైన నిర్ణయం తీసుకోవటం | .... | 91 |
| స్వయం నిర్వహణా వ్యూహాన్ని నిర్మించుకోవటం | .... | 109 |
| వనరులను గుర్తించటం, వ్యూహాత్మకంగా ఉపయోగించుకోవటం | .... | 143 |
| ఒత్తిడులను ఎదుర్కోవటం | .... | 165 |
| సమ్మోహనాత్మక ప్రేరణను కలిగించటం | .... | 181 |
| కొత్తకోణంలో ఆలోచించటం, మార్పులు తీసుకురావటం | .... | 211 |
| స్పష్టమైన భావప్రసారం చేయటం | .... | 237 |

విజయం సాధించడానికి అర్హతలేని
వ్యక్తినెవరినీ భగవంతుడు
ఇప్పటివరకు సృష్టించలేదు.

# నిరంతర విజయానికి ప్రణాళికను రచించటం

**ఈ భూమ్మీద ప్రాణంతో జన్మించడంతో మీ విజయ ప్రస్థానం ప్రారంభమైంది.**

**అమ్మా! అని పిలిచిన మరుక్షణం అభివ్యక్తిలో విజయం సాధించారు.**

**తొలి అడుగు వేసి నడకలో విజయం సాధించారు.**

**అఆలు దిద్ది చదువుని ప్రారంభించడంలో విజయం సాధించారు.**

**.... ఇలా ఎన్నో విజయపరంపరలతో మీ జీవనప్రస్థానం నడుస్తోంది.**

**చిన్న చిన్న పరాజయాలు కల్గించిన నిరుత్సాహం మీ విజయ పరంపరకు విఘాతం కాకూడదు.**

**మీ ప్రయాణానికి వందల, వేల చేతులు తోడుకావాలి.**

**అలా తోడుకావాలంటే మీ పరివారానికి మీరు నాయకుడిగా ఎదగాలి.**

ఒక కుటుంబం, ఒక కర్మాగారం, ఒక కార్యాలయం, సమాజం, రాష్ట్రం, దేశం ఇలా వ్యవస్థ రూపం ఏదైనా కావచ్చు. ఆ వ్యవస్థకు దిశానిర్దేశం చేసి ముందుకు నడిపించేవాడే నాయకుడు. ప్రతి ఒక్కరిలో నాయకత్వలక్షణాలుంటాయి. అయితే వాటిని గుర్తించి మెరుగులు దిద్దుకునేవారే మంచి నాయకులవుతారు. నాయకుడు సమర్థుడైతే వ్యవస్థ విజయపథంలో పయనిస్తుంది.

**ఒక వ్యవస్థకు దిశానిర్దేశం చేసేది నాయకుడు.**

## గాంధీజీ నాయకుడెలా అయ్యారు?



వ్యవస్థను విజయపథంలో నడిపించాలనుకునేవారు కొన్ని వ్యూహాలు, నియమాలు పాటించాలి. మహాత్మా గాంధీ అదే చేశారు. అందుకే అందరికీ మహాత్ముడయ్యాడు. మరి హిట్లర్ కూడా నాయకత్వం వహించాడు. కానీ ఈనాటికీ అతన్ని ద్వేషించే ప్రజలు, అతని స్వస్తిక్ గుర్తుని బ్యాన్ చేసిన దేశాలున్నాయి. ఈనాటికి అమెరికా ప్రజలు ఆ గుర్తుని చూస్తే మండి పడతారు.

నాయకుడు రాణించాలంటే నాలుగు ముఖ్యమైనకార్యాలు నిర్వహించాలి. జాక్‌వెల్ష్ అనే మేనేజిమెంటు గురువు వాటిని 4-Dలు అంటారు.

| | |
|---|---|
| **D**esigning | ప్రణాళిక |
| **D**irection | దిశానిర్దేశం |
| **D**ecision Making | నిర్ణయాలు తీసుకోవడం |
| **D**eligation | పని పురమాయింపు |

అవి ఎలా ఉంటాయో చూడండి.

## డిజైనింగ్ (Designing)

మంచి నిర్మాణం జరగాలంటే చక్కని డిజైన్ అవసరం కదా. ఒక వ్యవస్థను నిర్మించి విజయవంతంగా ముందుకు తీసుకువెళ్ళాలనుకున్నప్పుడు దానికి ఒక చక్కని ప్రణాళికను డిజైన్ చేసుకోవాలి.

ఆ ప్రణాళిక ప్రకారం సభ్యులందరూ ప్రవరించేలాగ, నాయకుడు నచ్చజెప్ప గలగాలి. వ్యవస్థ విజయానికి ఆ ప్రణాళిక ఎలా దోహదపడుతుందో చెప్పగలగాలి.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి గాంధీజీ చక్కని ప్రణాళిక తయారు చేశారు. రక్తం చిందించకుండా, తుపాకీ ఎత్తకుండా విజయం సాధించడానికి, అంతవరకు ఎవ్వరూ అవలంబించని, ఊహించని 'అహింస' ఆయుధంగా తీసుకున్నారు. అది సాధ్యం కాదేమోనని అనుమానం వ్యక్తపరిచిన సభ్యులకు నచ్చజెప్పగలిగారు.




సత్యాగ్రహాలు, నిరసనదీక్షలు, నిరాహార దీక్షలతో బ్రిటీషు దొరల బుర్రలు పనిచేయకుండా చేశారు. ప్రజలందరినీ ఒకే త్రాటి మీద నడిపించారు. ఆ ప్రణాళిక అద్భుతంగా పారింది. యుద్ధం సాగించకుండా సాగిన ఆ పోరాటం వలన స్వాతంత్ర్యం సిద్ధించింది.

ఏ రంగంలో నాయకత్వం వహించాలన్నా ముందు దానికి సంబంధించిన పుస్తకాలు చదవాలి. ఆ రంగంలో నిష్ణాతులైన వ్యక్తుల జీవితకథలు తెలుసుకోవాలి. వారు సంస్థను నడిపిన పద్ధతులను పరిశీలించాలి. అలాగే ఆ రంగంలో అపజయం చెందిన ఒకప్పుడు విజేతలుగా నిలిచి తరువాత కుప్పకూలిపోయిన వ్యక్తుల విశేషాలను కూడా అధ్యయనం చేయాలి. అప్పుడే దానిమీద పట్టు లభిస్తుంది. న్యాయ, చట్టపరమైన అంశాలను, ప్రజాసంబంధమైన అంశాలను అవగాహన చేసుకుని దీర్ఘకాలిక లక్ష్యంతో చక్కని ప్రణాళికను రూపొందించుకోవాలి. ఆ ప్రణాళిక అమలులో ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు చేసుకోవడానికి వెసులుబాటు ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

జాన్ నైస్‌బిట్ అనే రచయిత లీడర్‌షిప్ గురించి రాసిన పుస్తకంలో నాయకుడి పాత్రను ఇలా వివరించాడు, "నాయకుడు అందరినీ ఏక తాటిపై నడిపించి, వ్యవస్థతో మమేకం అవ్వాలి. వ్యవస్థలో తాను ఒక సభ్యుడిననే విషయం మర్చిపోకూడదు" అంటారు.